భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

29, అక్టోబర్ 2024, మంగళవారం భారత్ సమాచార్

యూనియన్ బ్యాంకులో 1,500 ఉద్యోగాలు



భారత్ సమాచార్, విద్య ;

ప్రముఖ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా యూబీఐ బ్రాంచుల్లో లోకల్ బ్యాంక్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అర్హులైన అభ్యర్థులు నవంబర్ 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

ఖాళీల వివరాలు:

* లోకల్ బ్యాంక్ ఆఫీసర్ (LBO) (జేఎంజీఎస్-I స్కేల్): 1,500 పోస్టులు (ఎస్సీ- 224; ఎస్టీ- 109; ఓబీసీ- 404; ఈడబ్ల్యూఎస్- 150; యూఆర్- 613)

రాష్ట్రాల వారీగా ఖాళీలు:

ఆంధ్రప్రదేశ్- 200, అస్సాం- 50, గుజరాత్- 200, కర్ణాటక- 300, కేరళ- 100, మహారాష్ట్ర- 50, ఒడిశా- 100, తమిళనాడు- 200, తెలంగాణ- 200, పశ్చిమ్ బెంగాల్- 100.

అర్హతలు:

గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం/ సంస్థ నుంచి ఏదైనా విభాగంలో రెగ్యులర్ బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

వయోపరిమితి:

01.10.2024 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి.

బేసిక్ పే స్కేల్:

నెలకు రూ.48,480-రూ.85,920.

ఎంపిక ప్రక్రియ:

ఆన్‌లైన్ పరీక్ష/ గ్రూప్ డిస్కషన్/ అప్లికేషన్స్ స్క్రీనింగ్/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు రుసుము:

జనరల్/ ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ అభ్యర్థులకు రూ.850. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగ అభ్యర్థులకు రూ.175.

ఆన్‌లైన్ పరీక్ష/ సబ్జెక్టులు:

రీజనింగ్ & కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు- 60 మార్కులు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు- 40 మార్కులు), డేటా అనాలిసిస్ & ఇంటర్‌ప్రెటేషన్ (35 ప్రశ్నలు- 60 మార్కులు), ఇంగ్లీష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు- 40 మార్కులు), ఇంగ్లీష్ లాంగ్వేజ్- లెటర్ రైటింగ్ & ఎస్సే (2 ప్రశ్నలు- 25 మార్కులు).

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:

అమరావతి, అనంతపురం, ఏలూరు, గుంటూరు/ విజయవాడ, కడప, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్/ సికింద్రాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

ముఖ్య తేదీలు..

ఆన్‌లైన్ దరఖాస్తులు/ ఫీజు చెల్లింపు ప్రారంభం: 24.10.2024.

ఆన్‌లైన్ దరఖాస్తులు/ ఫీజు చెల్లింపు చివరి తేదీ: 13.11.2024.

మరికొన్ని వార్తా విశేషాలు...

> **ఐఐటీ అడ్మిషన్ న్యూ రూల్స్ ఇవే...**

© 2024 Bharath Samachar